

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 5 అక్టోబరు 2025 పేజీలు 8


## స్థానిక సంస్థల ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసర్‌ల శిక్షణను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పిఒ, ఏపీఓలకు అక్టోబర్ 6న నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమంపై ఎంపీడీఓలు, తహసీల్దార్లతో వెబ్ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నిర్వహణలో కీలక పాత్ర వహించే ప్రీసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చేందుకు అన్నిఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. సరైన శిక్షణ గదులు, మైక్ సిస్టమ్, పవర్ పాయింట్ ద్వారా అవగానం కల్పించేందుకు ఏర్పాట్లు తదితర అన్ని రకాల ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని సూచించారు. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం పీఓలకు సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. పీఓలకు ఈ ట్రైనింగ్ కార్యక్రమం చాలా కీలకమని, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నిబంధనలు అవగాహన చేసుకుని సన్నద్ధత కావాల్సి ఉంటుందన్నారు. శిక్షణ సందర్భంగా పోలింగ్ నిర్వహణకు సంబంధించిన అన్ని విషయాలు, పి.ఒల బాధ్యతలు తెలుసుకున్నప్పుడే పీఓలు సక్రమంగా పోలింగ్ కేంద్రంలో పోలింగ్ నిర్వహించగలరని, కాబట్టి శిక్షణను సీరియస్‌గా, శ్రద్ధగా నిర్వహించాలన్నారు. పీఓలకు శిక్షణ సమయంలో వారి విధులకు సంబంధించిన హ్యాండ్ బుక్అందజేయాలనీ, నిబంధనలతో పాటు బ్యాలెట్ బాక్స్ నిర్వహణ హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇవ్వాలనీ సూచించారు. శిక్షణకు వచ్చే పీఓలకు పోస్టల్ బాలట్ ఫారం 14 కూడా అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏం జరిగిన పీఓలదే బాధ్యత అని, జాగ్రత్తగా వ్యవహారించాలని వారికి తెలియజేయా లన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డివో సుబ్రహ్మణ్యం, డీపీఓ రఘనాథ్, డప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, డిఈఓ అబ్దుల్ఇ ఘని, ఏఓ భాను, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ సమష్టిగా పనిచేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచించారు. అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం)లో ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, "పార్టీ కోసం కష్టపడే వారికి తప్పక అవకాశాలు లభిస్తాయి. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన వారందరినీ గుర్తించి గౌరవిస్తాం. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తదే" అని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి,

మిగతా 2లో

## మన ఊరు కోసం మన మందరం

### - గ్రామముఖద్వారం (ఆర్చ్) ప్రారంభించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట సూర్యన్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మొలకమామిడి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ ముఖద్వారం (ఆర్చ్)ను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. అమ్రాబాద్ మండలం అనంతరం గ్రామంలోని. పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, వృద్ధులకు దుప్పట్ల, క్రీడాకారులకు డ్రస్సుల పంపిణీ, పాల్గొన్న అనంతరం విజయదశమి సందర్భంగా గ్రామంలోని మహిళల బతుకమ్మ సంబరాల కార్యక్రమాలను వీక్షించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని మెల్కమామిడి గ్రామాన్ని ఒక మోడల్ విలేజ్ గా దాతల సాయంతో తీర్చిదిద్దినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ కమిటీకి సహకరించిన దాతలను టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ పెద్దలు, గ్రామ కమిటీ దాతలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు, పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ఘోర వైఫల్యం

- యూరియా సరఫరాలో ప్రభుత్వం వైఫల్యం చెందింది
- ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ గ్రామన బీఆర్ఎస్ కార్యకర్తలు ఎండగట్టాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉంది
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుంది

**కోస్గి సూర్యన్యూస్:** ప్రజా పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం కోస్గి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో కోస్గి, గుండుమాల్ మండలాల కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజాపాలన వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు నేటివరకు ఇవ్వలేదని అన్నారు. రైతులకు కావాల్సిన యూరియాను కూడా సమయానికి అందించలేని అసమర్థ ప్రభుత్వం యూరియా కోసం మహిళలను క్యూ లైన్లో నిలబెట్టిన ఘనత రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. స్థానికసంస్థల ఎన్నికలను జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ముఖ్యమంత్రికి ఒడిపోతామనే భయం పట్టుకుందని విమర్శించారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి విఫలం చెందారని,గ్యారంటీ లేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 10 బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం లాగా ప్రజలు బావించారని ప్రజలు మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్యాసం రామకృష్ణ, వెంకట్ నర్సిములు, జనార్ధన్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సాయిలు, పోషప్ప, కటికె నర్సిములు, కోనేరు సాయప్ప తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం చైర్మన్ మామిళ్ళపల్లి వేముల నరసింహారావు,తిప్పర్తి నరసింహారెడ్డి, అనంత ప్రతాప్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మేడమోని భాస్కర్ , ఉమామహేశ్వర డైరెక్టర్ లక్ష్మయ్య, మామిళ్ళపల్లి దేవస్థానం డైరెక్టర్ గణేష్ గౌడ్,అచ్చంపేట వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు మడ్డి తిరుపతయ్య గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాందాస్, కాంగ్రెస్ మండల ఇన్చార్జ్ శేఖర్ గౌడ్ మండల పార్టీ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమము తాత్కాలికంగా రద్దు : జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల సూర్యన్యూస్:** జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచా యతీ సాధారణ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అసౌకర్యానికి గురికాకూడదని తెలియజేశారు.

## ధన్వాడ మండలం బిజెపి నుంచి జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్న పాండు నాయక్



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండలంలో గిరిజనులు 38 శాతం వరకు ఉన్నారు దాదాపు 6వేల పై చిలుకు ఓటర్లు ఉన్నారు గత ఎన్నికల్లో ఆ ఏడు మంది సర్పంచ్లు ఇద్దరూ ఎంపీటీసీలు ఒక ఎంపీపీ జెడ్పిటిసి గా కొనసాగారు అందుకు గిరిజనులందరూ ఏకమై ఏ పార్టీ టికెట్ ఇస్తారు అని ఆశిస్తూ ఒక్క జడ్పిటిసిస్థానం అయినా జనరల్ స్థానంలో గిరిజనులు దక్కించుకునాలి అని ఆశిస్తున్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని'కురిహిని శెట్టి సంఘం' ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పువ్వులతో పెద్ద బతుకమ్మను సంఘం మహిళలు అందంగా అలంకరించి,ప్రత్యేక పూజలు నిర్వహించి ఆటపాటలు ఆడి ఆనందోత్సవాలలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కురిహిని శెట్టి సంఘం సభ్యులు,మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓపెన్ జనరల్‌కు న్యాయం చేయాలి



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం వెంటనే స్పందించి ఓపెన్ జనరల్‌కు న్యాయం చేయాలని ఎంపీడీవో రమేష్ కు మండల రాజకీయ పార్టీల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ,ఆర్ డి ఓ ,మండల పరిషత్ అధికారి పరిశీలించి ఓపెన్ జనరల్ ఎంపిటిసి స్థానాలకు , సర్పంచ్ స్థానాలకు న్యాయం చేయాలని మాజీ సర్పంచులు ఎంపిటిసిలు కోరారు. మండలంలో మొత్తం 44 సర్పంచ్ స్థానాలకు రాజకీయ రిజర్వేషన్ కేటాయింపుల్లో ఓపెన్ జనరల్ కు తీవ్రంగా అన్యాయం జరిగిందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ కర్ణాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పని మోహన్ రెడ్డి ,రాంపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి ,నారాయణరెడ్డి ,సురేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం




**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కే.నర్సిములు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై, గురుపూజోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5 న హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారు. ఆనంతరం జాతీయ స్థాయిలో ఆట బొమ్మ ల భోధనలో శిక్షణ కార్యక్రమం ముగించుకుని విచ్చేసిన సందర్భంగా పీఆర్టీయుటీఎస్ మండల శాఖ అధ్వర్యంలో శనివారం కున్సి లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం పీఆర్టీయుటీఎస్ మండల అధ్యక్షులు డీ.శేఖర్ మాట్లాడుతూ విద్యా రంగంలో అత్యుత్తమ కృషి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యనందించి నారాయణ పేటజిల్లా, కృష్ణ మండలం నుంచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా నర్సిములు ఎంపికవ్వడం హర్షణీయమన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో నూతన ఆవిష్కరణలు, నూతన విద్యా ప్రమాణాలతో విద్యార్థులను భోధన అందించి జాతీయ స్థాయిలో అత్యుత్తమ పురస్కారం అందుకోవాలని ఆకాంక్షించారు. సమాజనిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయుటీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతోషి, నరేందర్, మండల అధ్యక్షులు డీ.శేఖర్,గౌరవ అధ్యక్షులు నల్లే శివరాజ్, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శి వి.రామకృష్ణ, , జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం ఆలీ, జ్యోతి, మండల కార్యవర్గ సభ్యులు అమీర్, అనిత,అశోక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య వృత్తి సేవుడిచ్చిన ఓ గొప్ప వరం

### - ఎంబీబీఎస్ పీజీ నీటిలో రాష్ట్ర రాష్ట్ర స్థాయి 60వ ర్యాంకు సాధించిన ధన్వాడ హర్షితను సన్మానించిన ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి వ్యవస్థాపకులు కే బ్రహ్మయ్య చారి



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ఇటీవల ప్రకటించిన ఎంబిబిఎస్ పీజీ నీట్ ఫలితాల్లో మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ధన్వాడ శ్రీనివాసులు, ప్రవీణ ల కుమార్తె ధన్వాడ హర్షిత రాష్ట్రస్థాయిలో 60వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా ధన్వాడ హర్షితను ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి మరియు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో హర్షితను ఘనంగా సన్మానించారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో గల వీర బ్రహ్మంగారి దేవాలయం ప్రాంగణంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య శంకర్ విశ్వకర్మ సేవాసమితి వ్యవస్థాపకులు కె. బ్రహ్మయ్య మాట్లాడుతూ వైద్య వృత్తి దేవుడు ఇచ్చిన ఓ పెద్ద వరమని, ఈ వృత్తిలో మానవత్వంతో మెలగడమే కాకుండా నిరుపేదలకు సేవచేసుకునే అవకాశం, వివిధ రకాల వ్యాధిగ్రస్తులకు పునర్జన్మను ప్రసాధించే అవకాశం ఉన్న ఇలాంటి వృత్తిలో కొనసాగడం ఎంతో అదృష్టమని ఆయన అన్నారు. ఈ వృత్తిలో ఉన్నంతకాలం ఆయా తమ వద్దకు వచ్చే వ్యాధిగ్రస్తులతో స్నేహపూర్వకంగా ఉండాలని దాని ద్వారా వారు మానసిక త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విశ్వకర్మ కులస్తుల్లో హర్షిత లాంటి ప్రతిభగల విద్యార్థులు ఉండడం ఎంతో సంతోషమని, ఇలా పట్టుదలతో చదువుకోవాలన్న ఆకాంక్ష ఉన్న విద్యార్థులకు తాము వెన్నంటే ఉంటామని, అలాంటి వారికి ఆర్థిక సహకారాలు అందించి చదువులో మరింత ముందుకు వెళ్లేందుకు దోహదపడుతామని ఆయన హామీ ఇచ్చారు. పట్టుదలతో చదివే విద్యార్థులు తమ విశ్వబ్రాహ్మణ కులంలో ఉండడం ఎంతో సంతోషమని అలాంటి విద్యార్థులకు ధన్వాడ హర్షిత ఓ ఆదర్శంగా నిలుస్తుందని, ఆచార్యా జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి వ్యవస్థాపకులు కే. బ్రహ్మయ్య చారి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు రమేష్ చారి, ప్రముఖ న్యాయవాది వీర బ్రహ్మయ్య చారి, గార్లపాడు బాబు చారి లు తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూర్ మండల కాంగ్రెస్ సమావేశం స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఆసక్తి గల అభ్యర్థుల పేర్ల సేకరణ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్ణాటకలోని ఇద్లూరు శ్రీ శంకర్ లింగేశ్వర స్వామి దేవాలయం వద్ద శనివారం రోజు ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయదలచిన అభ్యర్థుల పేర్లను సేకరించి పార్టీ అధిష్టానానికి పంపడం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి తెలిపారు. సమావేశానికి మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ కె. గోవిందప్ప (రిటైర్డ్ టీచర్), మాజీ ఎంపీపీ ఎం. మణెమ్మ, ఎం. గోపాల్ రెడ్డి, ప్రస్తుత పిఎసిఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, ఊట్కూర్ పట్టణ అధ్యక్షులు కొక్కు లింగం, మండల యూత్ అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి, పులిమామిడి మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్, బసవరాజ్ గౌడ్, మల్లేపల్లి మాజీ సర్పంచ్ కథలప్ప, అమీన్పూర్ మాజీ ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, కురువ వెంకటేష్, టప్ప యజ్ఞ దత్తు, ఎల్కోటి జనార్దన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఊట్కూర్ మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో చురుకుగా పాల్గొన్నారు.

# పెబ్బేరులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రదాత గౌరవ మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్, ఆధ్వర్యంలో పెబ్బేర్ సుభాష్ చౌరస్తాలో శనివారం ఫ్రూట్స్ కటింగ్ చేసి మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకష్టాలను తనకష్టాలుగా భావించి నిజమైన ప్రజానాయకుడు. ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న జన హృదయనేత. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కర్రే స్వామి మాజీ కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి గోపి బాబు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విశ్వరూపం సత్య రెడ్డి వడ్డే ఈశ్వర్ ఎండి మజీద్ సొప్పరి బీచ్ పల్లి సాయి రెడ్డి రాజశేఖర్ ఎల్లయ్య ఎద్దుల సాయి సహదేవుడు శాంతన్న వసంత్ బసవరాజు ఎం రాములు రాము గోవిందు నాయుడు వీరస్వామి నాయుడు వడ్డే రమేష్ వేణు అరుణ్ కుమార్ బాలకృష్ణ కార్తీక్ రవి ఎల్ల స్వామి బాలకృష్ణ రమేష్ వేణు అశోక్ అఖిలాచారి శివ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్, మాజీ డిప్యూటీ సర్పంచ్



**అచ్చంపేట సూర్య న్యూస్.:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంత మండలం గువ్వలం పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కప్పెర రాఘవులు, డిప్యూటీ సర్పంచ్ రేవల్లి వెంకటయ్య బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, విజేందర్ రెడ్డి, బీసీ సెల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ : డిఈఓ విజయలక్ష్మి



**మల్దకల్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి శనివారం అకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న తరగతి గదులను, సైన్స్ ప్రయోగశాల, కంప్యూటర్ గది, వంట గది పరిశీలించి, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో మంచి రిజల్ట్స్ తీసుకురావాలని, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కేజీబీవీ మల్దకల్ పాఠశాలను సందర్శించి, స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి వస్తువుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఈమె వెంట జిల్లా సెక్టోరల్ అధికారి అంపయ్య, మండల విద్యాధికారి జి సురేష్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రియాంక మృతికి కారకులైన వారి పై కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**గద్వాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా గట్టు మండలం చిన్నోని పల్లి గ్రామానికి చెందిన రఘునాథ్ గౌడ్ (పిసి -2620) తాను చదువుకునే దగ్గర ప్రేమించిన దళిత అమ్మాయి ప్రియాంక ను, ప్రేమ పేరుతో, శారీరకంగా వాడుకొని, పెళ్లి చేసుకోవడం లేదని చిన్నోని పల్లి గ్రామానికి వచ్చి గట్టు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగ గట్టు పోలీస్‌స్టేషన్‌లో తేది:17.07.2025 నాడు కేసు నమోదు చేసి విచారణ అనంతరం తేది:31.07.2025 నాడు నిందితుడు రఘునాథ్ గౌడ్ ను రిమాండ్ చేస్తూ, విధుల నుండి సస్పెండ్ చెయ్యడం జరిగింది. ప్రస్తుతం ప్రియాంక మృతికి కారకులైన వారి పై కూడ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారు ఉన్న ఉపేక్షించేది లేదని మరియు సస్పెండ్ అయినా కానిస్టేబుల్ రఘునాథ్ గౌడ్‌ను పర్మినెంట్‌గా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం నుండి తొలగిస్తున్నట్లు(డిస్మిస్ చేస్తున్నట్లు) జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు, ఐ పి ఎస్ తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న డి.ఎస్.పి



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల డిఎస్పి మొగులయ్య దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నందీకర్ ,పట్వారి అరవిందరావు తదితరులు పాల్గొన్నారు. దేవాలయం దర్శించుకున్న డీఈవో శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన విజయలక్ష్మి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకులు స్వాగతం కలిపి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం అందజేశారు.

# క్రీడలను ప్రోత్సహించడం అంబేద్కర్ యువజన సంఘం లక్ష్యం

- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి సంఘం సభ్యులు సాతాని శ్రీను
- విజేతలకు బహుమతులు అందజేసిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలపరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల యువజట్లు పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించాయి. ఈ సందర్భంగా సంఘ సభ్యుడు సాతాను శ్రీను మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించి, భవిష్యత్తులో మంచి క్రీడాకారులను తీర్చిదిద్దడమే మా ప్రధాన ఉద్దేశ్యం. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా ఐక్యతను పెంపొందిస్తాయి. అందుకే దసరా పండుగ సందర్భంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహించాం అని తెలిపారు. శనివారం ఫైనల్ పోటీలో రసవత్తరంగా సాగిన మ్యాచ్‌లో పెద్దకొత్తపల్లి లియో టీం విజేతగా నిలవగా, పెద్దకారుపాముల వీర హనుమాన్ యూత్ రెండవ స్థానాన్ని, పెద్దకారుపాముల అంబేద్కర్ యూత్ మూడవ స్థానాన్ని దక్కించుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు. మొదటి బహుమతిని గడ్డికోపుల మల్లేష్ ?12,000, రెండవ బహుమతిని మేకల శివ ?8,000, మూడవ బహుమతిని కటిక వెంకటేష్ ?5,000 విరాళాలుగా అందజేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన గ్రామస్థులు, యువత, అభిమానులందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో క్రీడా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తేవాలనే సంకల్పాన్ని అంబేద్కర్ యువజన సంఘం వ్యక్తం చేసింది.

# వసంతోత్సవంతో ముగిసిన దేవి శరన్నవరాత్రులు



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గత 11 రోజులుగా దేవి శరన్నవరాత్రులను అంగరంగ వైభవంగా ప్రతిరోజు ఒక అలంకారంతో అదే విధంగా ప్రతిరోజు ఒక ప్రత్యేక పూజా కార్యక్రమం ఒక ప్రత్యేక నైవేద్యం సమర్పించి అమ్మవారికి ఘనంగా నవరాత్రులు ఏర్పాటు చేసి విజయదశమి మరుసటి రోజు వసంతోత్సవం నిర్వహించారు. వసంతోత్స వం సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంపై కొత్తకోట పట్టణం పురవీధుల గుండా మేళ తాళాలు భాజా భజంత్రీలు బాణాసంచా కాలుస్తూ సాంప్రదాయ నృత్యాలతో మరియు బతుకమ్మ ఆడుతూ శోభయాత్రగా పట్టణంలో రథోత్సవం నిర్వహణతో అమ్మవారి నవరాత్రులు ముగించాయి. వసంతోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా వీరనాట్యం. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రత్యేక కళాకారుడు వసంతోత్సవంలో భాగంగా వీరనాట్యం ప్రదర్శించారు. వీరనాట్యం అనగా ఇది ఒక రకమైన ప్రత్యేక నృత్య రూపం ఇందులో నాట్యం చేసేవారు ఖడ్గాలను, వీర డోలు ధరించి నిప్పులు చేరిగే మంటల నడున ఇనుప చువ్వలు చూలాలతో నిమ్మకాయలు కొబ్బరికాయలను చిదిమేస్తూ నృత్యం చేస్తారు. అందులో భాగంగా పెద్ద పెద్ద ఇనుప చూవలను నోటి దవడల నుండి అటు నుండి ఇటువైపుకు పొడుచుకోవడం నాలుకపై పెదవులపై ఇనుప చువ్వలతో పొడుచుకొని చేసే వీరభద్ర నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు భీమా చంద్రకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించగా పట్టణ ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు భీమా ప్రభాకర్, శ్రీనివాసులు, నాగరాజు, శంకర్, వై సత్యం, విజయ్ మరియు మహిళలు పట్టణ అధ్యక్షురాలు జయలక్ష్మి, రాధిక, భారతి, జ్యోతి, అనిత, స్వర్ణలత, మంజుక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# రామన్ పాడ్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలి

- పుష్కలంగా నీరు ఉన్నా అందించడంలో విఫలం
- అధికారుల తీరుపై ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలి
- సమావేశంలో మాట్లాడిన బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు



**మదనాపురం సూర్య :** రామన్ పాడ్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని బిసిపొలిటికల్ జెఏసి మదనాపురం మండల అధ్యక్షులు బి. మహేందర్ నాయుడు అన్నారు. శనివారం రామనపాడు ప్రాజెక్టును బీసీసంఘం జేఏసీ నాయకులతోకలిసి సందర్శించి మాట్లాడారు. ప్రాజెక్టులో నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ ప్రజలకు రైతులకు అందించడంలో అధికారులు విఫలమైనారన్నారు. 8 నెలల నుండి సాకులు చెప్తున్నారు తప్పా పనితనంలో ఎటువంటి మార్పులు లేవని అధికారుల తీరుపై విరుచుకుపడ్డారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు రామన్ పాడ్ ప్రాజెక్టును గానీ నీటిని అందించడంలో గానీ అధికారులు, నాయకులు, పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అధికారులపై చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాగునీటిని అందించడంలో తోడ్పాటు కావాలని సూచించారు. పర్యాటకులు, వాహనదారులు, రైతుల ప్రయాణానికి రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బీటీ రోడ్డును వేయించాలన్నారు. నెలరోజుల్లో ప్రాజెక్ట్ పక్కల వరి కొనుగోలు కేంద్రం స్టార్ట్ అయితుందన్నారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ మంచి నీటిని అందించాలన్నారు. కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి జిల్లా నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్,మదనాపురం కన్వీనర్ నరసింహ యాదవ్,ఆత్మకూర్ మండల కన్వీనర్ మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**AL-MADINA COLLEGE OF EDUCATION**
(Affiliated to Palamuru University, Recognized by the NCTE, By Govt. of T.G.)
Salemnagar, Mahabubnagar. Cont.: 9885611930, 9440296963, 9440415676

**B.Ed (2025-26) -Admission Notification**
**B- CATEGORY SEATS (MANAGEMENT QUOTA)**

Applications are to invite qualified and eligible candidates for 25% seats in B-Category for admission in to B.Ed. Course for the Academic Year **2025-2026**. SEATS AVAILABLE ELIGIBILITY: With or Without TG-Ed CET Marks in Concerned Degree for OC-50% and 40% for SC, ST, BC & PHC Students
Application from can be obtained from this college on or before between 10:00 AM to 5:00 PM

| SL. No. | Methodology wise Seats | 25% B-Category Seats |
|---|---|---|
| 1. | Mathematics | 06 |
| 2. | Physical Science | 04 |
| 3. | Biological Science | 06 |
| 4. | Social Studies | 09 |
| | Total | 25 |

Application forms can be obtained from the office of this college on payment of Rs. 200/-. of the filled-in application form with all originals certificate & two set of Xerox copies

Sd/-
Secretary & Correspodent

# పల్లెల్లో మొదలైన స్థానిక ఎన్నికల వేడీ

- జెడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచ్ పదవులకు పోటాపోటీ
- అభ్యర్థుల వేటలో పార్టీల నాయకులు
- అగ్రనాయకుల అండదండలకై అభ్యర్థుల ఎదురుచూపులు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** స్థానిక ఎన్నికల నగారా మోగడంతో మండల పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంది.జెడ్పీటీసీ,ఎంపీటీసీ వెనువెంటనే సర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుండడంతో ఒక్కసారిగా గ్రామాలలో ఎన్నికల కోలాహలం మొదలైంది.మండల పరిధిలో ఒక్క జడ్పిటిసి,15ఎంపీటీసీలు 42గ్రామ సర్పంచ్, 354వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.జెడ్పిటిసి స్థానం ఎస్సీ మహిళలకు రిజర్వ్ కావడంతో ఆశలు పెట్టుకున్న చాలామంది నేతలు సతీమణులను రంగంలో దింపాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఎంపీపీ స్థానం బీసీ జనరల్ రిజర్వు కావడంతో, ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీగా అవుతామని చాలామంది బీసీ నేతలు,బీసీ జనరల్ ఎంపిటిసి స్థానాలుగా ఉన్న కామారం, గురుకుంట, కొండాపూర్, సాధారణ జనరల్‌గా ఉన్న ఇప్పటూర్, కిషన్‌గూడాల నుండి పోటీకి సిద్ధమవుతున్నట్లు సమాచారం. సర్పంచులకు పోటీ చేయాలనుకున్న నేతలు గ్రామాలలో దసరా పండుగ నుండే మందు,మటన్,విందులతో ఎన్నడులేనివిధంగా చిన్నా,చితక పనులు ఉంటే మాకు చెప్పండి,మేం చేసి పెడతాం అంటూ వరసలు పెట్టి మరీ పలకరిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.వార్డు స్థాయి నుండి జెడ్పీటీసీ స్థాయి వరకు,ప్రధాన పార్టీలు,అభ్యర్థుల మధ్య హోరాహోరి పోటీ నెలకొనే వాతావరణం కనిపిస్తుంది.దీంతో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు,సర్పంచ్ పదవులకు రిజర్వేషన్ ప్రకారంగా బలమైన అభ్యర్థులను రంగంలో దించేందుకు, అభ్యర్థుల వేటలో అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే ప్రయత్నాలు మొదలుపెట్టాయి. కాగా సుదీర్ఘకాలంగా పార్టీలకు పనిచేస్తూ, పార్టీలను నమ్ముకుని కష్టనష్టాలను అనుభవించి, పదవుల కోసం ఎదురుచూస్తున్న నేతలకే పెద్దపీట వేస్తారని, కొంతమంది అభ్యర్థులు బలమైన కృతనిచ్చేయంతో ఉన్నట్లు వినికిడి.దీంతో అగ్రనాయకుల ఆశీర్వాదం, అండదండలకై, పోటీ చేసే అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.

## శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులుగా కట్టా సుధాకర్ రెడ్డి నియామకం



**అచ్చంపేట సూర్యన్యూస్:** శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులుగా మొదటిసారిగా నల్లమల్ల ప్రాంతమైన అచ్చంపేటకు ప్రాంతానికి చెందిన కట్టా సుధాకర్ రెడ్డి నియామకమయ్యారు కాషాయమే ఊపిరిగా ఉద్యమాలు చేసినటువంటి వ్యక్తి కట్టా సుధాకర్ రెడ్డి ఏబీవీపీలో 14 సంవత్సరాలుగా పూర్తిస్థాయి కార్యకర్తగా ఆ తర్వాత బిజెపిలో కొనసాగుతూ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేస్తున్న కట్ట సుధాకర్ రెడ్డి శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డులో ప్రత్యేక ఆహ్వానితులుగా నియామకం కావడం పట్ల పలువురు నేతలు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కట్టా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తనను శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించినందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- ఉపాధ్యక్షులుగా ఎన్నికైన జాజుల సురేష్‌ను సత్కరించిన గువ్వల



**వంగూరు సూర్య న్యూస్.** మండలంలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి నాయకులు గువ్వల బాలరాజు అన్నారు. ఆయన మండలంలోని నిజాంబాద్ గ్రామానికి చెందిన జాజుల సురేష్ నూతనంగా బిజెపి మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బిజెపి పార్టీ బలోపేకానికి కృషి చేయాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఖానాపురం భాస్కర్ కస్తూరి రమేష్ తాడూరి శ్రీనివాసులు కస్తూరి రేనయ్య ఖానాపురం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## జంతు సంపదను రక్షించుకుందాం



**కోస్గి సూర్య న్యూస్:** మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను రక్షించుకుంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. శనివారం ప్రపంచ జంతు సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కు పర్యావరణంలో జంతువుల పాత్ర అనే అంశంపై ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ హరితదళ సమన్వయకర్త వార్ల మల్లేశం మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నో అరుదైన జంతువులు కనుమరుగైపోయాయని జంతుసంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, వాటిహక్కులను కాపాడటంకోసం అందరూ బాధ్యతాయుతంగా వ్యవహారించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి పేరిట కొనసాగుతున్న మానవ కార్యకలాపాల వల్ల జంతువుల ఆవాసాలు విధ్వంసం అవుతున్నాయని, అర్థం పర్థం లేకుండా అడవులు నరికి వేయడం, మంచినీటి వనరుల విధ్వంసం చేయడం వల్ల జంతువులు వేగంగా అంతరిచిపోతున్నాయని అన్నారు. భూమిపై మనిషికన్నా ముందే జంతువులు ఉన్నట్లు సైన్స్ చెబుతున్నదని మనిషి మాత్రమే స్వార్థపరుడుగా మారి ఇతర జీవుల మనుగడకు అడ్డుపడుతున్నాడని అన్నారు. మూగజీవాల పట్ల ప్రేమ, జాలి, దయ, మానవత్వం కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. అంతకుముందు జంతు సంరక్షణ పద్ధతుల పై డాక్యుమెంటరీ తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘటన స్థలానికిచేరుకొని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి





**మదనాపురం సూర్యన్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం లోని సరళ సాగర్ ప్రాజెక్టు వద్ద కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన పి.శేఖర్ చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రవాహంలో గల్లంతయ్యాడన్న సమాచారం తెలుసుకుని, ఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను పర్యవేక్షించి, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బందితో మాట్లాడి గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించి, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ క్రీడాల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి బాధిత కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రియాంక మృతికి కారణమైన రఘు గౌడ్, ఆయన కుటుంబ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టంతో హత్య కేసు నమోదు చెయాలి

- ఐజ రాజుమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎంఎస్పి జిల్లా కన్వీనర్ డిమాండ్

**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా లో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రయాంక మృతి చందడం దురదృష్టకరం. ప్రేమ పేరుతో తమ జీవితాన్ని నాశనం చేసి, కుల వివక్ష తో పెళ్ళికి నిరకరించిన గట్టు మండలం చిన్నోని పల్లి గ్రామానికి చెందిన రఘు గౌడ్ అనే కానిస్టేబుల్ నుండి న్యాయం కోసం గత కొన్ని నెలలుగా పోరాటం చేసి, తానే నా భర్త గా భావించి ఆయన తోనే నా జీవితం అంటూ చిన్నోని పల్లి గ్రామం లోనే నివాసం ఉంటూ , ఆకస్మాత్ గా ఆత్మ హత్య కు పూనుకోవడం నేడు చనిపోవడంచూస్తే, దీని వెనక ఏదో కుట్ర దాగి ఉందనే అనుమానాలు కలిగిస్తుంది. అంతేకాదు , గద్వాల జిల్లా లో సంపన్నులు అగ్ర వర్ణ నాయకుల రాజకీయ చదరంగం లో ఒక దళిత సామాజిక వర్గం (మాదిగ ) చెందిన అమ్మాయి ప్రేమ పోరాటం ఓడిపోయి ,అలసి పోయి, నేడు ప్రాణం విడిచిన ప్రియాంక పోరాటం విఫలమయ్యింది. ఇదీ గద్వాల జిల్లా కు ఒక ఆడపడుచు శాపం గా మారుతుంది, ఈమె మరణం మన జిల్లా కు ఒక చరగని మచ్చ గా మిగిలి పోతుంది ఒక ఆడపిల్ల ప్రేమ కుల మత శీలనికి ఆత్మ గౌరవానికి ఈ గద్వాల ఈ జిల్లా లో న్యాయం జరగదు అనేది ఈ సంఘటన తో తేలిపోయింది. ఈమే మరణం మన జిల్లా కు శాపం గా మారకుండా చట్టం తన పనిని నిస్పక్ష పాతంగా నిర్వతించి బాధితురాలి మృతికి ప్రత్యేక్షంగా గాను పరోక్షంగా కారణం అయినా వారి ని కఠినంగా శిక్షించాలని పోలీస్‌శాఖను, మరియు న్యాయ స్థాన్ని కోరుచున్నారు.

## పింఛన్ల పెంపు మరిచిన ప్రభుత్వం

- స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పాలి
- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఎన్నికల వేళ ఇచ్చిన పింఛన్ల పెంపు హామీని అధికారం లోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మరిచిందని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు.ఆరు గ్యారెంటీల్లో బాగంగా వృద్దులు,వితంతు పింఛన్లను 2 వేల నుంచి 4 వేలకు,వికలాంగుల పింఛను 4 వేల నుంచి 6 వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి వారి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి పెంచకుండా మోసం చేసిందనీ అన్నారు. ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. వృద్దులు, వితంతులు, వికలాంగులు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పి కాంగ్రెస్ పార్టీ నీ ఓడించాలని కోరారు.

## శోభాయమానంగా దుర్గామాత నిమజ్జన శోభా యాత్ర



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ ఈశ్వర్ మందిర్ లో ప్రతిష్టించిన దుర్గామాత నిమజ్జన వేడుకలు డాక్టర్ రాజకుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఉదయం దుర్గామాతకు డాక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ మధుసూదన్ రెడ్డి దంపతు లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దుర్గామాత శోభయాత్ర గ్రామ పురవీధుల గుండా శోభయామానంగా కొనసాగింది. శనివారం చండీ హోమం పూర్ణాహుతి మహా మంగళ హారతి తదితర పూజలు చేపట్టారు. నిమర్జనం ఊరేగింపులో మహిళలు చిన్నారులు నృత్యాలు చేస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. జాజాపూర్ భజన మండలి మహిళా సంఘాల సభ్యులు భక్తులు నిమర్జనం వేడుకలు తిలకించేందుకు భారీ ఎత్తున తరలివచ్చి తమ భక్తిని చాటారు. ఈ సందర్భంగా గురు స్వామి డాక్టర్ రాజ కుమార్ మాట్లాడుతూ దుర్గా మాత ఆశీస్సులు ప్రతి ఒక్క రిపై ఉండాలని అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారిని రోజుకో రూపంలో అలంకరించామని అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామంలోని యువ కులు మహిళలు పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక చేయాలి బిజెపి మండల నాయకులు



**రేవల్లి సూర్య :** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు రేవల్లి మండలలో స్థానిక ఎన్నికల ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల లిస్ట్ కొరకు సమీక్ష సమావేశం నిర్వచడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షులు ఎస్ బాలు నాయక్ ఆధ్వరంలో నిర్వహించడం జరిగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికల్లో మండలం లొ ఎక్కువ స్థానాల్లో గెలుపొందాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర మహిళా నాయకురాలు జ్యోతి, మండల ఇంచార్జి గంధ%శీ% ప్రవీణ్, రావడం జరిగింది. మండల నాయకులు వారిని సత్కరించారు. వారితో పాటు జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్, మరియు రేవల్లి మండలం ఉపాద్యారాలు సరిత , మండల ఉపాధ్యక్షులు లింగస్వామి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, గిరిజన మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, జాములు పరశురామ బూత్ అధ్యక్షులు నరేష్ శ్రీశైలం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ మండలంలో సర్పంచ్ ఎన్నికల పీఓలకు శిక్షణ

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండలంలో జరగబోయే సెకండ్ ఆర్డినరీ సర్పంచ్ ఎన్నిక-2025కు సంబంధించి పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ప్రకటించారు. ఆయన శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్న వివరాల ప్రకారం, శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 6వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో (జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్) నిర్వహించబడనుంది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు పోలింగ్ అధికారులు శిక్షణలో తప్పనిసరిగా పాల్గొనాలని ఎంపీడీవో సూచించారు. ఎన్నికల రోజు నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. అలాగే, శిక్షణకు అందరూ కచ్చితంగా సమయానికి హాజరుకావాలని ధనుంజయ గౌడ్ సూచించారు.

## సరిహద్దున పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు : ఎస్సై నవీద్



**కృష్ణ సూర్య న్యూస్ :** శనివారం నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలోని కర్ణాటక సరిహ ద్దు 167 జాతీయ రహదారి కృష్ణ నది బ్రిడ్జి వద్ద 24/7 పర్మినెంట్ చెక్పోస్ట్ ను ఏర్పాటు చేసిన్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ జిల్లాలోకి అనధికార రవాణా, అక్రమ మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలు చట్టవిరుద్ధంగా జిల్లాలోకి రాకుండా నివారణకు చెక్ పోస్ట్ కీలకమన్నారు. పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటు ప్రతి అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహనాలు వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచనలు సలహాలు ఎస్సై సూచించారు. అదేవిధంగా సీసీ కెమెరాలు లైటింగ్, 24 గంటలు షిఫ్టుల వారీగా పోలీస్ సిబ్బంది ని ఏర్పాటు చేయడం జరిగిందన్ని ఎస్సై నవీద్ తెలిపారు.

# గద్వాల జిల్లాలో ప్రేమ, పెళ్లి పేరుతో ఖమ్మం యువతిని మోసం చేసిన కానిస్టేబుల్

**- గత కొన్ని రోజులుగా ఆ యువకుడు మరియు ఆ యువకుడి బంధువులతో పోరాడి ఆత్మహత్య చేసుకున్న ఖమ్మం యువతి**

**- కారకులైన చిన్నోనిపల్లి కానిస్టేబుల్ రఘు గౌడ్ ను వెంటనే అరెస్టు చేయాలి అంటున్న ప్రజా సంఘాల నాయకులు**



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చిన్నోని పల్లి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ రఘు గౌడు ప్రేమిస్తున్నా పెళ్లి చేసుకుంటానని ఖమ్మం కు చెందిన యువతితో కొన్నాళ్లు తిరిగి పెళ్లి చేసుకోమనే సరికి ముఖం చాటేయటంతో మనస్థాపం చెందిన ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. గట్టు పోలీసు స్టేషన్ పరిధిలోని చినోనిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రియాంక, చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన రఘు గౌడ్ అనే కానిస్టేబుల్ తో గత కొన్నేళ్లుగా ప్రేమ వ్యవహారం ఉన్నట్లు, తనను పెళ్లి చేసుకోవాలని ఆ యువతి రెండు నెలల క్రితం చిన్నోనిపల్లి గ్రామానికి రాగ, ఆ యువకుడు పెళ్లికి నిరాకరించడంతో అప్పట్లోనే గద్వాల జిల్లా పోలీసులను ఆశ్రయించింది. స్పందించిన అధికారులు ఆ వ్యక్తి పై చీటింగ్ కేసు నమోదు చేశారు. ఆ రఘు గౌడ్ అనే వ్యక్తి జైల్లుకు వెళ్లి ఇటీవల బెయిలు పై విడుదల అయ్యాడు. అప్పటి నుంచి ఆ యువకుడి ఇంట్లోనే ఆ యువతి నివసిస్తోంది. మళ్ళీ ఇంటికి వచ్చిన రఘు గౌడ్ తో పెళ్లి ప్రస్తావన రాగా రఘు గౌడ్ పెళ్లికి నిరాకరించడంతో రెండు రోజుల క్రితం పురుగుల మందు సేవించింది. దీంతో గమనించిన స్థానికులు గద్వాల ఆసుపత్రిలో చికిత్స కు తరలించగా చికిత్స అనంతరం కొంత ఆరోగ్యం మెరుగైంది ఇంటికి వెళతానని హాస్పిటల్ నుండి తిరిగి ఆ గ్రామానికి చేరుకున్న ఆ యువతి శనివారం ఉదయం మృతి చెందింది. ఒక్కసారిగా ఈ ఘటనతో జిల్లా లోని ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఖమ్మం యువతి మృతిని ఖండించారు. కారకులైన వారిని వెంటనే శిక్షించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరేశ్ నాగరాజు సురేష్ రంగస్వామి పరమేశ్ మునిస్వామి సురేష్ వికాస్ మాహనాయుడు నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతకు ఘనంగా సన్మానం



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని కుర్తిరావుల చెరువు గ్రామానికి చెందిన సులోమాన్ (సుధాకర్) మీరా కుమారి దంపతుల కుమారుడు రాణా ప్రతాప్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన పబ్లిక్ కమీషన్ సర్వీస్ గ్రూప్ 1 ఫలితాలలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన సందర్భంగా అదేవిధంగా అదే గ్రామానికి చెందిన విద్యార్థి బస్వరాజ్ తండ్రి అగ్గి సంటెన్న ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో మాజీ జడ్పీటీసీ పటేల్ ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, తాటికుంట చంద్రశేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,గ్రామస్థులు కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. గ్రామ అంబేడ్కర్ జ్ఞాన కేంద్రం అభివృద్ధి కై పటేల్ ప్రభాకర్ రెడ్డి పదివేల రూపాయల ను కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మన గ్రామం నుండి రాష్ట్ర స్థాయిలో ఉన్నతమైన గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన రాణా ప్రతాప్ అందరికీ ఆదర్శం,విద్యార్థి బస్వరాజ్ ఎంబీబీఎస్ సీట్ సాధించడం గ్రామానికి,మండలానికి ఆదర్శం అని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులకు రాణా ప్రతాప్ సింగ్‌ని, బస్వరాజ్‌ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థంచేసుకొని, సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. చదువు ద్వారానే ఈ సమాజం మారుతుందని, చదువు పట్ల నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దేవన్న,ఉపాధ్యక్షుడు వెంకటన్న,మాజీ గ్రామ అధ్యక్షుడు బొల్లెద్దుల కృష్ణ,మాజీ ఉపాధ్యక్షుడు బుడ్డన్న,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తోటబాయి తిమ్మారెడ్డి,మాజీ సర్పంచ్ భగవంతు, కోటీశ్వర్ గౌడ్, భాస్కర్ గౌడ్, బుచ్చిరెడ్డి, కిషోర్, దావీదు, అంజనేయులు, సుధాకర్, దేవసహాయం ,ఏసేపు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలోని విభాగాలను పరిశీలించిన ఎస్పీ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** పోలీసులు పారదర్శకంగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా ఎస్పి డాక్టర్ జి.వినీత్ అన్నారు. శనివారం ఎస్పీ జిల్లా ఎస్పీ కార్యాలయం లోని వివిధ విభాగా లను ఎస్బి, డిసిఆర్బి, ఐటీ కోర్, ఎంటి,ఆర్ ఐ స్టోర్ తదితర ఆఫీస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి విభా గంలో జరుగుతున్న పనితీరును వివరంగా పరిశీలించి, సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ విధి విధానాలను పరిశీలించారు. ప్రతి ఆఫీసు లో (5ఎస్) రికార్డుల క్రమ పద్ధతి నీ ఇంప్లిమెంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు హెడ్ క్వాటర్స్, కమాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాలను పరిశీలించి, సిసి కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని జిల్లాలో ని అన్ని సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్లో వీక్షించే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజాసేవలో క్రమశిక్షణ, పార దర్శకత సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి అధికారి బాధ్య తతో వ్యవహరించాలన్నారు. అలాగే జిల్లా స్థాయిలో నేరాల నియంత్రణ ప్రజాభద్రత సాంకే తిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో జిల్లా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటా మని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్,ఆర్ ఐ. నరసింహ, ఎస్సై లు నరేష్, సునీత, పురుషోత్తం, సురేష్ తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత విగ్రహం నిమజ్జనం



**లింగాల, సూర్య న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లింగాల మార్కెట్‌లో ప్రత్యేక మండపంలో కొలువుతీరి పూజలు అందుకున్న దుర్గామాతను శనివారం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి శనివారం లింగాల శివారులోని చేరువులో నిమజ్జనం చేశారు. దుర్గామాతకు అలంకరించిన ఆభరణాలు, వస్త్రాలు, గాజులు వేల వేశారు. అమ్మవారి శోభయాత్రకు మహిళలు బొడ్డెమ్మలు, యువకుల కోలాటాలు, అందరిని అలరించాయి. మండలంలోని వివిధ గ్రామాలలో దుర్గామాత ప్రతిమను ప్రధాన వీధుల గుండా ఊరేగించి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## రాత్రి సమయంలో బారికేడ్ ఢీకొని యువకుడు మృతి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బారికేడ్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మరికల్ మండలం మాధవరం గ్రామానికి చెందిన మ్యాదరి కురుమూర్తి (32) కోళ్ల దాబా నుంచి గ్రామానికి వెళు తుండగా మరికల్ సబ్ స్టేషన్ వద్ద బారికేడ్ ను ఢీ కొట్టి కిందపడ్డాడు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాములు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**కోడేరు, సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన ఆది కొమ్ము రాములు అకాల మరణం చెందడం తో విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు వారి కుటుంబానికి ధైర్యం నింపి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగినేని జగదీశ్వరరావు, దూ రెడ్డి సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆది కొమ్ము లక్ష్మయ్య, పోడేండ్ల సురేష్, చామంతి రాజు, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ పోడేండ్ల జగన్, కొమ్మ కురుమయ్య, రామాచారి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి



**అడ్డాకుల,మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని శాఖపూర్ లో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన సంఘటన నెలకొన్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శాఖాపూర్ కు చెందిన ఆకుల చెన్నయ్య (35) శుక్రవారం సాయంత్రం గ్రామ సమీపంలోని ఊర చెరువు దగ్గరకు చేపల వేటకు వెళ్లాడని ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడని తెలిపారు. శనివారం ఆకుల చెన్నయ్య చెరువులో శవమై తేలడంతో స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవపంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. కాగా మృతునికి ముగ్గురు ఆడపిల్లలు, భార్య ఉన్నారు.

## ప్రేమ, పెళ్లి పేరుతో మోసం : యువతి ఆత్మహత్య



**గద్వాల సూర్య న్యూస్:** ప్రేమిస్తున్నా పెళ్లి చేసుకుంటానని యువతితో కొన్నాళ్లు తిరిగి పెళ్లి చేసుకోమనే సరికి ముఖం చాటేయటంతో మనస్థాపం చెందిన ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. గట్టు పోలీసు స్టేషన్ పరిధిలోని చినోనిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రియాంక, చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడితో గత కొన్నేళ్లుగా ప్రేమ వ్యవహారం ఉన్నట్లు, తనను పెళ్లి చేసుకోవాలని ఆ యువతి రెండు నెలల క్రితం చిన్నోనిపల్లి గ్రామానికి రాగ, ఆయువకుడు పెళ్లికి నిరాకరించడంతో అప్పట్లోనే గద్వాల జిల్లా పోలీసులను ఆశ్రయించింది. చీటింగ్ కేసు నమోదు కాగ ఆ యువకుడు జైళ్లుకు వెళ్లి ఇటీవల విడుదల అయ్యాడు. అప్పటి నుంచి ఆ యువకుడి ఇంట్లోనే ఆయువతి నివసిస్తోంది. కాగ ఆ యువకుడు పెళ్లికి నిరాకరించడంతో పురుగుల మందు సేవించింది. గద్వాల ఆసుపత్రిలో చికిత్స అనంతరం తిరిగి ఆ గ్రామానికి చేరుకున్న ఆ యువతి శనివారం ఉదయం మృతి చెందింది.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**మల్దకల్ సూర్య న్యూస్:** గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో చోటు చేసుకుంది... ఎస్సీ కాలానికి చెందిన పేర పోగు శాంతిరాజు (36) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారిని కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు తన ఇంటి దగ్గరనే కొళాయి నీళ్లను పట్టుకుంటున్న సమయంలో హఠాత్తుగా గుండెలో నొప్పి వచ్చిందని తన భార్యకు చెప్పడంతో శాంతి రాజు తన స్నేహితులు కలిసి గద్వాల ప్రభుత్వ హాస్పటల్ లకు తీసుకువెళ్లారు. హాస్పటల్లో చికిత్స పొందుతూ ఉదయం 9 గంటలకు మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు.

## పోలీసుల చొరవతో ప్రేమ జంటకు వివాహం



**అడ్డాకుల, సూర్యన్యూస్:** మండలపరిధిలోని కందూరు రామలింగేశ్వర ఆలయంలో శనివారం ఓ ప్రేమ జంటకు పోలీసుల చొరవతో వివాహం జరిగింది. పోలీసుల జోక్యంతో ప్రేమ జంట వివాహానికి దారి తీసిన పరిస్థితులు ఈ విధంగా ఉన్నాయి. కందూర్ లో బీసీ సామాజిక వర్గానికి చెందిన ముష్టి శివ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన దోమరాధను పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసి పెళ్లికి నిరాకరించాడు. దాంతో బాధితులు జిల్లా అడిషనల్ ఎస్పీ రత్నం కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా అడ్డాకుల ఎస్సై సదరు ముష్టి శివను వివరణ కోరారు. దాంతో ముష్టి శివ వివాహానికి అంగీకరించడమే కాకుండా దోమరాధ పేరు మీద ఒక ఎకరం భూమి రిజిస్టర్ చేయిస్తానని ఒప్పుకోవడం జరిగింది. అందులో భాగంగానే శనివారం కందూరు రామలింగేశ్వర ఆలయంలో గ్రామస్తుల, ఇరువురి కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహం జరిపించారు. ఈ సందర్భంగా ముష్టి శివ తన భార్యను మంచిగా చూసుకుంటానని అందరి సమక్షంలో ఒప్పుకున్నాడు. ఈ సందర్భంగా ఇరువురు కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కందూర్ గ్రామానికి చెందిన కొత్త శ్రీను, బోయ రమేష్,గట్టు నరేందర్, దోమ కరెన్న, వెంకటయ్య,రాంచందర్, ఓపాలా కృష్ణయ్య, రాములు, మరియు మంగరాయి వెంకటేశ్వర్లు, యాదయ్య, దయాకర్, నరేందర్ గౌడ్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం




**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ లో అతిథి అధ్యాపక పోస్టుకు ఈ నెల 8 వరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్ ప్రకటన తెలిపారు. పీజీలో 55% మార్కులతో పాసై ఉండాలని అలాగే నెట్, సెట్, పి హెచ్ డి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపల్ నారాయణ గౌడ్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని మున్నూరు గ్రామానికి చెందిన కావాలి గోవిందు అనారోగ్యంతో మృతి చెందాడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని గ్రామ అధ్యక్షుడు ధీరమల్లు యాదవ్ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శీలా రెడ్డి లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ సత్యనారాయణ కావాలి రాజు కావాలి రాములు ఏ స్వామి చిన్న నరసింహ కే శివ హరిబాబు బాల పీరు తదితరులున్నారు.

## ఘనంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప జన్మదిన వేడుకలు




**గండీడ్ మేజర్ న్యూస్:** బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,వికారాబాద్ జిల్లా జీఎస్టీ ప్రచార కమిటీ కన్వీనర్ డాక్టర్.వెన్న ఈశ్వరప్ప జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు,కార్యకర్తలు, ప్రజల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.వెన్నచేడ్, గండీడ్ మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో నాయకులు, గ్రామస్తులు వెన్న ఈశ్వరప్పను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాసులు,ఏ.వి.రాములు, మాజీ ఎంపీపీ కొమ్మిరే లక్ష్మయ్య, బిజెపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, మాజీ ఎంపిటిసి వెంకటేశం, మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు చాకలి బాలయ్య, ఉపాధ్యక్షులు మల్కయ్య, భద్రేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ చిరంజీవికి ఘన సన్మానం



**వంగూరు సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పోతారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వావిలాల చిరంజీవి గ్రూప్ 1లో 169 ర్యాంక్ సాధించి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ (%ూజుూ%) ఉద్యోగానికి ఎంపిక కావడంతో గ్రామ ప్రజలు వారి స్నేహితులు శనివారం గ్రామంలో ఆయనకు అభినందన సభ నిర్వహించి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సాయ శక్తుల కృషి చేస్తాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పులిజాల గెల్వయ్య కేవీపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు మాజీ సర్పంచ్ లు చిలుక శ్రీనివాస్ రెడ్డి బాత్క శంకర్ యాదవ్ సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి అన్నారం మాజీ సర్పంచ్ గౌరమ్మ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మాధవరెడ్డి కర్ణిక అనిత కేశమల్ల రామస్వామి మున్నూరు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పరుశురాం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించినమాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని జొన్నల బొగుడ గ్రామానికి చెందిన కడ్తాల పరుశురాం కి అనారోగ్య కారణంగా భారీగా వైద్య ఖర్చులు పెరగడంతో, బాధితుడు విషయాన్ని గ్రామ పెద్దల దృష్టికి తీసుకువెళ్లారు. సమస్య పరిష్కారం కోసం వెంటనే స్పందించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఈ విషయంను తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పురావస్తు, సంస్కృతిక మరియు పర్యాటక శాఖల మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు.మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి వికలాంగుడైన పరుశురాం కి వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం అందేలా అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మంజూరైన చెక్కును అనారోగ్య బాధితుడు పరుశురాం కి శనివారం గ్రామ మాజీ సర్పంచ్ జరపటి కురుమూర్తి, మాజీ ఎంపీటీసీ ఆది ధర్మేందర్ తో కలిసి రూ.20,500 విలువ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ జె. కురుమూర్తి, మాజీ ఎంపిటిసిలు బద్య నాయక్, ఆది ధర్మేందర్, డి. రవికుమార్, ఎండీ హుస్సేన్, రాజు, హనుమంత్ నాయక్, వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పరుశురాం కి ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల్లో విజయం లక్ష్యంగా పని చేయాలి

**- బిజెపి సీనియర్ నాయకులు ఎస్ పాండురంగారెడ్డి**



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** స్థానిక సంస్థల్లో విజయం లక్ష్యంగా పనిచేయాలని బిజెపి సీనియర్‌నాయకులు ఎస్ పాండురంగారెడ్డి కార్యకర్తలకు సూచించారు. శనివారం జిల్లాపార్టీ కార్యాలయంలో పాలమూరు గ్రామీణ మండల పార్టీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇన్చార్జి ఎస్ పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ఎంపీటీసీ సర్పంచి స్థానాలకు అభ్యర్థులపేర్లను సేకరించడం జరిగింది. పాండురంగరెడ్డి మాట్లాడుతూఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా అందర్నీ కలుపుకొని ముందుకు పోవాలని ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థి కీలకమని అభ్యర్థి ఎంపికలో గ్రామస్థాయిలో పార్టీ క్యాడర్ సమన్వయంతో ఎంపిక చేయాలని వారికి సూచించారు. సాధారణ ఎన్నికలకు గ్రామస్థాయి ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని ప్రతి విషయాన్ని అందరూ సమిష్టిగా కూర్చొని చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు బొంగు గంగన్న, మాజీ అధ్యక్షులు కోడూరు ఎంపిటిసి రాజు గౌడ్, మీడియా సెల్ జిల్లా కన్వీనర్ కేసతీష్‌కుమార్, జిల్లాకార్యదర్శి తాటి వెంకటేశ్వరమ్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేశం మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు జాం శ్రీనివాసులు, యాట మల్లేష్, మునియ తదితరులు పాల్గొన్నారు.

# కోడ్ ముగిసే వరకు ప్రజావాణి రద్దు : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమ వారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనిం చి ప్రజలు సహకరించాలని తెలిపారు.

# గ్రామపంచాయతీ వర్కర్స్ 3 నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

**- పిడిఎఫ్.ఎస్‌యు జిల్లా అధ్యక్షుడు హరీష్, పదం జిల్లా అధ్యక్షుడు హరీష్**



**ఐజ సూర్యన్యూస్:** తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) అనుబంధం ఆధ్వర్యంలో ఐజ మండలంలోని ఎంపిడిఓ భాస్కర్‌వినతి ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్లకు గత 3 నెలలు గడుస్తున్న జీతాలు ఇవ్వని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పండుగ పూట కూడా కార్మికుల కుటుంబం పిల్లలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లిస్తాంఅన్న ప్రభుత్వం ఇంతవరకు ఊసే లేదు అత్యంత మురికి పనిని ఆపరిశుభ్రంత కుడిన పనిని తమ సొంత పనిగా భావించి శుభ్రం చేస్తున్నారు అని తెలిపారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకు కావలసిన బూట్లు, గ్లౌజులు, మొదలగు వర్కర్లకు కావలసిన పనిముట్లు ఏర్పాటు చేయాలని అలాగే జీతాలు వారి అకౌంట్లోనే పడేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ సోమశేఖర్, చినరాజు, ఆంజనేయులు, తిప్పన, రాముడు, ఏసన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో నూతన జిల్లా కోర్టు భవనాలకు నేడు శంకుస్థాపన

## - 20 ఎకరాల్లో 12 కోర్టులు
## - రూ.81 కోట్లతో కాంప్లెక్స్



**వనపర్తి, సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా అభివృద్ధిలో మరో మైలురాయి నమోదుకానుంది. జిల్లా కేంద్రానికి సమీపంలోని నాగవరం శివారులో రూ.81 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న కోర్టుల సముదాయానికి ఆదివారం ఉదయం శంకుస్థాపన జరగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి హరీష్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా జిల్లా బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు డి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, “ఇది వనపర్తికి శాశ్వత న్యాయవేదిక”గా నిలిచే ప్రాజెక్ట్ అని, ప్రజలకు అందుబాటులో ఉండేలా కోర్టు కాంప్లెక్స్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 కోర్టులు, సమగ్ర సేవలు ఈ నూతన న్యాయ సముదాయం 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడుతోందని మొత్తం 12 కోర్టులు ఇందులో ఏర్పాటు కానుండగా, ప్రజలకు అన్ని న్యాయసేవలు ఒకేచోట లభించేలా సమీకృత కోర్టు కాంప్లెక్స్ రూపొందించారని ఆయన వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రణాళిక రూపొందించబడిందని చెప్పారు. ఉన్నతాధికారుల సమక్షంలో శంకుస్థాపన ఈ శంకుస్థాపన కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి, జస్టిస్ మాధవి దేవి, మాజీ జస్టిస్ డి. నాగార్జున, జస్టిస్ సాంబశివ నాయుడు, వనపర్తి ప్రిన్సిపాల్ జడ్జి ఎం.ఆర్. సునీత, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, సీనియర్ న్యాయవాదులు, బార్ సభ్యులు తదితరులు హాజరుకానున్నారు. వనపర్తి అభివృద్ధికి కొత్త ఊపిరి నాగవరం శివారులో ఇప్పటికే మెడికల్ కళాశాల, కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణం, కేంద్రీయ విద్యాలయం, నర్సింగ్ కళాశాలలు ఉండగా, తాజాగా కోర్టు సముదాయం కూడా అదే ప్రాంతంలో స్థాపించబడుతుండడం వనపర్తి అభివృద్ధికి మరింత బలాన్నిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బార్ అసోసియేషన్ కృషి ప్రశంసనీయం ఈ ప్రాజెక్టు అభివృద్ధిలో వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్ నాయకత్వంలో న్యాయవాదులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రజలకు న్యాయసేవలు వేగంగా, సమర్థవంతంగా అందించాలన్నదే మా లక్ష్యం” అని ఆయన స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షుడు డి. శ్యామ్, సభ్యులు నిరంజన్ బాబా, శ్రీనివాస్ గౌడ్, రాజు, వంశీ, మాజీ అధ్యక్షుడు భరత్ కుమార్, న్యాయవాది వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**వనపర్తి, సూర్య న్యూస్:** రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు వనపర్తిలో శనివారం ఘనంగా జరిగాయి. పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వనపర్తి పట్టణయువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, వనపర్తి మండల యువత అధ్యక్షులు చిట్యాల రాము, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. అన్ని మతాల పెద్దలసమక్షంలో సర్వమత ప్రార్థనలు, వేదపండితుల ఆశీర్వాదాలతో ప్రారంభమైన ఈ శిబిరం యువత రక్తదాన చేసి శిబిరాన్ని విజయవంతం చేశారు. అభిమాని మోహన్ ఆపిల్ పండ్లతో తయారు చేసిన కేక్‌ను మాజీ మంత్రి కట్ చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. నాగవరం గ్రామంలో జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి ప్రారంభించారు. శ్రేయోభిలాషులు, కార్యకర్తలు బాణాసంచాతో,



శాలువాలతో తమ నాయకున్ని సన్మానించి అభిమానం చాటుకున్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలి



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండల కేంద్రంలో విజన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో బాల్య వివాహాల రహిత దేశం గా భారత్‌ను నిలపాలి అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు చెయ్యకూడదని, జిల్లాలోని వివిధ గుడులు, మసీదులు, చర్చిలలో అవగాహన కార్యక్రమాలు చేపటిన్నట్లు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఏదైనా సమాచారం ఉంటే 1098 కి లేదా విజన్ ఆర్గనైజేషన్ వారికి 100 కి తెలియజేస్తామని,పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ అధికారులు స్వప్న, శైలజ మరియు భక్తులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
**8008622757**